వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఖమ్మం, వరంగల్
మంగళవారం 21-07-2026



## కన్న కొడుకే.. కానీ కడతేర్చారు!

- ఏళ్ల తరబడి వేధింపులు.. • తాగొచ్చి తల్లిదండ్రులు, అక్కలపై దాడులు
- భరించలేక చివరకు కన్నవాళ్లే ప్రాణాలు తీశారు
- కుమారుడి హత్య కేసులో తండ్రి, ఇద్దరు అక్కల అరెస్ట్
- మద్యం వ్యసనం.. కుటుంబంలో పెరిగిన కలహాలు
- ఒక కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసిన మద్యం వ్యసనం

7





# అక్రమమైతే ఏం.. అడిగినంత ఇస్తున్నారుగా..

- మంగపేటలో మద్యం విక్రయాలకు అనుమతులు లేవు
- అధికారుల అండతోనే దుకాణం తెరిచారు
- అందినకాడికి దోచుకుంటున్నారు
- ఏటూరునాగారం వైన్స్ ద్వారా అక్రమ తరలింపు ..
- నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహణ
- సిండి"కేటు"గాళ్ల అరాచకం

## ఏటూరు నాగారం ఎక్సైజ్ అధికారుల భరితేగింపు ..

ములుగు జిల్లా ఏటూర్ నాగారం డివిజన్ మంగపేట మండలంలో వైన్స్ షాపులకు,బెల్ట్ షాపులకు ఎటువంటి అనుమతులు లేవు అయినా సరే ఎక్సైజ్ అధికారులకు అడిగినంత సొమ్ము సమర్పించి అడ్డదారుల్లో మంగపేట లో మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు,ఏటూర్ నాగారం కేంద్రంగా అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది నిర్వహణదారులు ఏటూర్ నాగారం సిండి"కేటు"గాళ్లతో కుమ్మక్కై ఒక్క సర్టిఫికెట్ మీద రెండు షాపులు నడిపినట్లుగా ఏటూరునాగారం సిండికేటర్ మంగపేట ను కూడా దత్తత తీసుకుని దందా నడిపిస్తున్నట్లు వస్తున్న ఆరోపణలకు మంగపేట లో మద్యం ఏరులై పారుతుండడమే సాక్ష్యం గా నిలుస్తుందనే చర్చ అటు మండల కేంద్రంలోను గ్రామ గ్రామ ల్లో జోరుగా సాగుతోంది ఇంకేముంది అడిగినంత ఇస్తున్నారుగా అక్రమమైతే ఏం అన్నట్లుగా అన్ని విధాలుగా ఎక్సైజ్ అధికారుల సహాయ సహకారాలు వైన్స్ సిండికేట్ వ్యాపారులకు విక్రయదారులకు వ్యాపారం పూర్తిగా అందడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఏటూరు నాగారం సిండికేట్ వ్యాపారులు మంగపేట లోను వారి దందా కొనసాగిస్తుండడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా అక్రమ దందా కు మద్దతు తెలుపుతున్న ఎక్సైజ్ అధికారులపై వేటు వెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

2







## మనోడే.. అధ్యక్షుడయ్యాడు!

- అందరినీ కలుపుకుపోయే స్వభావం..
- సేవా కార్యక్రమాలే లక్ష్యం..
- సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకత్వం..

2

భద్రాచలం, జూన్ 20 (డిడి9 వార్త)

భద్రాచలంలో రోటరీ క్లబ్ కార్యదర్శిగా శ్రీనాథ్ రాజేష్, కోశాధికారిగా రామకృష్ణలతో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.



# అక్రమమైతే ఏం.. అడిగినంత ఇస్తున్నారుగా..



- ఏటూరు నాగారం ఎక్సైజ్ అధికారుల భరితేగింపు ..
- మంగపేటలో మద్యం విక్రయాలకు అనుమతులు లేవు
- అధికారుల అండతోనే దుకాణం తెరిచారు
- అందినకాడికి దోచుకుంటున్నారు
- ఏటూరునాగారం వైన్స్ ద్వారా అక్రమ తరలింపు ..
- నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహణ
- సిండి"కేటు"గాల్ల అరాచకం
- ఆటోల్లో తరలింపు .. అధిక ధరలకు విక్రయాలు ..
- కిరాణా దుకాణాల్లో బెల్ట్ జోరు
- బహిరంగంగానే విక్రయాలు..

**ఏటూర్ నాగారం,జూలై 20,(డిడి9 వార్త):**

ఏజెన్సీ ప్రాంత వాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మద్యం సిండికేట్ వ్యాపారులు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు వారి బలహీనతను ఆసరాగా చేసుకుని వ్యాపారం సాగిస్తున్నారు ఈ మద్యం వలన ఎందరో విగతజీవులుగా మారిన అటు ఎక్సైజ్ అధికారులకు కానీ ఇటు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం కానీ ఏ మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు పోలీస్,రెవెన్యూ అధికారులపై కూడా అనుమానాలు రేకత్తిస్తున్నాయి,మద్యం మహమ్మారి వలన శాంతి భద్రతలకి కూడా భంగం వాటిల్లే ప్రమాదం ఉన్నప్పటికీ వాటిని నియంత్రించే దిశగా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడమే ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. మద్యం వ్యాపారులు ఇచ్చే ముడుపులతో ఎక్సైజ్ అధికారులు కళ్ళు మూసుకుని పోయాయి అని,అవినీతి మత్తులో వారికి జరుగుతున్న అక్రమాలు ఏ మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని కనీసం పోలీస్ యంత్రాంగానికి అయిన పట్టించుకోవాలని స్థానికులు అంటున్నారు. చాలా మంది యువకులు, మధ్యవయస్కులు,వృద్ధులు మద్యానికి భానిసై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నప్పటికీ వారి ప్రాణాలతో మద్యం వ్యాపారం సాగిస్తుంటే వారు ఇచ్చే ముడుపులు ఎక్సైజ్ అధికారులు పుచ్చుకొని కళ్ల ముందు జరుగుతున్న అక్రమ మద్యం వ్యాపారానికి సహాయ సహకారాలు అందించడం దారుణం అని స్థానికులు వాపోతున్నారు ప్రజా ఆవాసాల పక్కనే బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో ప్రజలు రైతులు వారి జేబులను ఖాళీ చేసుకుంటున్నారు వారి ఒల్లును గుల్ల చేసుకుంటున్నారు అని ఇక పల్లెలు, గ్రామీణ ప్రాంతాల్లోనైతే పరిస్థితి దారుణంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బెల్లాపు నిర్వాహకులు రైతులకు మద్యం బాటిళ్లు ఇస్తూ ఖాతా పెడుతూ పెద్దమొత్తంలో డబ్బులు లాగడంతో కుటుంబాల్లో తరుచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. రూ.200 బాటిల్ కు వారు అధిక ధరలకు అమ్మి ఇష్టమున్నంత రాసుకుంటూ రైతులను ప్రజలను దోచుకుంటున్నట్లు మందుబాబులు వాపోతున్నారు.రోజు కాయా కష్టం చేసి వచ్చిన రూపాయలను మద్యానికి పెట్టడంతో వారి కుటుంబాల్లో ప్రతిరోజు చిచ్చురేగుతుంది అని పక్కింటివాళ్ళు చెబుతున్నారు అధికారులు బెల్ట్ షాపులపై దృష్టి సారించకపోవడం వలన బెల్ట్ షాపుల నిర్వాహకుల వ్యాపారం ల మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు అని వాపోతున్నారు

**మద్యానికి బానిసలుగా మారుతున్న యువత ...**

తల్లిదండ్రులు మద్యానికి బానిసలుగా మారడంతో యువత సైతం వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి విలువైన జీవితాలకు అర్థం లేకుండా చేతులారా నాశనం చేసుకుంటున్నారు. పోలీస్ శాఖ తరచు కాలేజీలకి వెళ్లి గంజాయి డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్థాలను నష్టాన్ని యువతకు అవగాహన కల్పిస్తున్నారు. కానీ అదే యువత వారి ఇళ్లపక్కనే కొనసాగుతున్న బెల్టుషాపుల్లో తక్కువ ధరకు దొరికే చీప్ లిక్కర్లను తాగి వారి జీవితాలను అర్ధ ఆయుష్షుతోనే ముగించుకుంటున్నా నేపథ్యంలో పోలీసు అధికారులు యువతకు అవగాహన కల్పించి బెల్ట్ షాపుల దారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు గతంలో చాలా సార్లు ఎక్సైజ్ అధికారులు ముడుపుల మత్తులో మూలుగుతుంటే పోలీస్ శాఖ సహాయ సహకారాలతో స్థానికులు బెల్ట్ షాపులపై దాడులు చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు ఏటూరు నాగారంలో ఎక్సైజ్ శాఖ ఉందా ఒకవేళ ఉన్న లేనట్టేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి కనీసం పోలీస్ శాఖ అయిన ఈ విషయంపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకునీ బెల్ట్ షాపులను తొలిగించాలని మేధావులు కోరుతున్నారు

**రెండు మండలాల్లో 600కు పైగా బెల్ట్ షాపులు..**

ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో సుమారుగా 600కు పైగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని సమాచారం. ఇక ఏటూరునాగారం మండల కేంద్రంలో అయితే గల్లీ గల్లీకి బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంది. ముఖ్యంగా మంగపేట మండలంలో ఎలక్షన్స్ నిర్వహణ లేకపోవడంతో మద్యం షాపులకు టెండర్లు కొనసాగడం లేదు. దాంతో ఏటూరునాగారం లోని మద్యం షాపుల నుండే నిత్యం బెల్ట్ షాపులకు నిర్వాహకులు వేలల్లో మద్యం సరఫరా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది ఏకంగా మంగపేట మండల కేంద్రంలో ఒక వ్యాపారి లక్షల్లో మద్యం నిలువ చేసుకొని తన అనుచరులతో ఇతర గ్రామాలకు మద్యాన్ని ఒక్కో క్వార్టర్ బాటిల్ పై రూ.20 పెద్ద బాటిల్ పై ఇంకా ఎక్కువ ధరకు విక్రయాలు జరుపుతు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా దందా కొనసాగిస్తున్న ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి దీంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులైపారుతుంది. వ్యాపారస్తులు లక్షల రూపాయల దోచుకుంటూ అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం బెల్ట్ షాపులపై దాడులు చేయడం లేదంటే ప్రతినెల వారికి అధిక మొత్తంలో ముడుపులు

అందుతున్నాయని వస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చే విధంగా జరుగుతున్న సంఘటనలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి

# మనోడే.. అధ్యక్షుడయ్యాడు!

- రోటరీ క్లబ్‌కు కొత్త సారథిగా షేక్ అజీమ్
- అందరినీ కలుపుకుపోయే స్వభావం...
- సేవా కార్యక్రమాలే లక్ష్యం...
- సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకత్వం...
- ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి... అందరినీ కలుపుకుపోయే స్వభావం... సమాజ సేవ పట్ల అంకితభావం... ఇవే ఆయన బలం. ఇప్పుడు అదే వ్యక్తి రోటరీ క్లబ్‌కు కొత్త సారథిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనే షేక్ అజీమ్.
- రోటరీ క్లబ్ 39వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా షేక్ అజీమ్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**భద్రాచలం, జూన్ 20 (డిడి9 వార్త):**

భద్రాచలంలో రోటరీ క్లబ్ కార్యదర్శిగా శ్రీనాథ్ రాజేష్, కోశాధికారిగా రామకృష్ణలతో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, పాకాల దుర్గాప్రసాద్ విశిష్ట అతిథిగా విచ్చేశారు. అలాగే, నూతన సభ్యులతో అసిస్టెంట్ గవర్నర్ వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార ఆఫీసర్‌గా వ్యవహరించి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ అజీమ్ మాట్లాడుతూ... ఈ ఏడాది జిల్లా గవర్నర్ సహకారంతో ప్రజోపయోగకరమైన శాశ్వత ప్రాజెక్ట్‌లను (పెర్మినెంట్ ప్రాజెక్ట్స్) చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు వరలక్ష్మి, మాజీ కార్యదర్శి బాలకృష్ణ మహేంద్ర, హరి ప్రసన్న కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, ప్రోగ్రామ్ చైర్మన్, పాస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్తా, యశోద రాంబాబు, వీరయ్య, అజయ్ కుమార్, నాగేశ్వర రావు, మునికేసావ రావు, శ్రీ మహాలక్ష్మి, వసంతరావు, మధు, చైతన్య, డాక్టర్ సోమయ్య , సభ్యులు చలపతి, సాగర్, శ్రీనివాస రావు, మోహన కృష్ణ గ్లాడ్ స్టోన్, నరసింహారావు, శ్రీధర్ రెడ్డి, వంద వాసు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

